# భాగం-II

## రూపకల్పన/ విధి విధానాలు మరియు విశ్లేషణ

భారత దేశమునకు స్వాతంత్ర్యము వచ్చినప్పటినుండి వికేంద్రీకరణ ద్వారా అధికారములు, బాధ్యతలు మరియు ఆర్థిక వనరులను వివిధ స్థాయిలకు పునఃపంపిణీ చేయాలనే విషయం ఒక చర్చనీయాంశంగా ఉంది. నిర్దేశించిన విధులకు సంబంధించి భౌగోళిక, స్థల వర్ణనాత్మక, భాషా పరమైన, ప్రాంతీయ పరమైన జాతి, సాంస్కృతిక మరియు ఆర్థిక పరమైన మళ్ళింపుల ద్వారా ఉత్పన్నమయ్యే జాతి విస్తరణ మరియు సంకీర్ణతలు వివిధ ప్రాంతీయస్థాయిలలో స్వేచ్ఛగా నిర్ణయాన్ని తీసుకొనే ఒక పరిపాలనా విధానాన్ని ప్రోత్సహించవవలసిన అవసరం ఉంది. ఊహాత్మకంగా, వికేంద్రీకరణ అనే పదాన్ని రాజకీయ, పరిపాలనా, ఆర్థిక మరియు మార్కెట్ లేదా ఆర్థిక వికేంద్రీకరణ అనే వివిధ మార్గాల్లో చూడవచ్చు.

2. విశ్లేషణాత్మకంగా వికేంద్రీకరణపై అవగాహన మరియు ఏదైనా అభివృద్ధి కార్యక్రమం లేదా పథకం యొక్క ఉత్పాదనలో ఒక ఏజన్సీ ఏస్థాయిలో ఎంతవరకు అనుమతించబడుతుందో, దానిపై ఎంతవరకు పరిమితులు వర్తిస్తాయో మరియు దానిపై ఎంతవరకు పరిమితులు సాధించవచ్చు అనేది తరచుగా విధాన రూపకర్తల విషయపరమైన అభిప్రాయలకు భిన్నంగా ఉంటుంది. ఈ విషయపరమైన అభిప్రాయాలు మరియు ఉద్దేశపరమైన అంచనాలలోని విభేదాలు, వికేంద్రీకరణ ప్రక్రియలను అవలంబించు మరియు ఉద్ధేశాలపై సమర్ధవంతంగా సమన్వయించుకుని మరియు చర్యలు తీసుకొనేటువంటి ఒక కార్యాచరణ లోపించడం వలన ఉత్పన్నమవుతాయి. ఊహాత్మకతను నిర్వహణకు ఎలా సమన్వయపరచుకోవాలనేది విధాన రూపకర్తలకు ఒక సవాలుగా ఉంది.

3. వికేంద్రీకరణ అనేది ఏదైనా అడ్మినిస్ట్రేటివ్ స్ట్రక్చర్‌లో అట్టడుగు స్థాయిలో ఉన్న వ్యక్తులు పాల్గొనడానికి మరియు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో పాల్గొనే ప్రయత్నం. వికేంద్రీకరణ ప్రక్రియలో అధికార మరియు ప్రధాన ప్రభుత్వ విధుల బాధ్యత రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలు, ప్రైవేట్ రంగం లేదా పౌర సమాజానికి బదిలీ చేయబడుతుంది. నిర్మాణాత్మకంగా ఇది విస్తీర్ణం, ప్రక్రియలు – రాజకీయ, పరిపాలనా, ఆర్థిక – మరియు

ప్రభుత్వ రంగంలో మరియు ప్రైవేట్ రంగాల భాద్యతలను కలిగి ఉంటుంది. సమాచారాన్ని సేకరించడం మరియు విశ్లేషించడం మరియు వాటిపై అత్యంత సముచితమైన స్థాయిలో వ్యవహరించడం మరియు నిర్ణయాత్మక స్థాయిలో నిర్వాహకుల (ఏజెన్సీలు) ద్వారా నిష్పక్షపాతంగా అంచనా వేయడానికి వీలు కల్పించే ప్రక్రియ ద్వారా సమాచార ఎంపికలు తీసుకోవడం చాలా అవసరం. ఉదాహరణకు, కొండ ప్రాంతంలోని గ్రామ పంచాయతీలకు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకోవడానికి అవసరమైన మొత్తం సమాచారం కేంద్రం వద్ద ఉందా? మొత్తం సమాచారాన్ని సేకరించడం వలన గణనీయమైన ఖర్చు ఉంటుంది. ప్రస్తుత కాలంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సాధనాల సహాయంతో ఇది చేయవచ్చని భావించినప్పటికీ, సరైన అవగాహన మరియు అప్లికేషన్ కోసం మొత్తం సమాచారాన్ని సమీకరించే మరియు గ్రహించే సామర్ధ్యం నిర్ణయం తీసుకునే ఏజెన్సీకి ఉందా?

4. అధికారాలు మరియు విధులను బదిలీ చేసే ప్రయోజనం కోసం సరైన స్థాయిని మనం ఎలా నిర్వచించాలి? భారతదేశపు రాజ్యాంగంలోని ఏడవ అనుసూచిలో శాసనపరమైన అధికారాలు మరియు కర్తవ్యాలను గురించి మూడు జాబితాలను నిర్దేశించింది. ఒకటవ జాబితాలో కేంద్రమునకు సంబంధించిన విషయాలను రెండవ జాబితాలో రాష్ట్రప్రభుత్వములకు సంబంధించిన విషయాలను మరియు మూడవ జాబితాలో కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాల రెండింటికీ సంబంధించి అధికార పరిధిని కలిగి ఉండే విషయాలకు సంబంధించిన ఉమ్మడి జాబితాలో వివరించబడినాయి. మూడవ జాబితాలో ఉన్న విషయాలకి సంబంధించి శాసనపరమైన విభేదాలు ఎదురైనపుడు కేంద్ర పార్లమెంట్ ద్వార చేయబడిన చట్టాలే అమలౌతాయి. కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల రాజ్యాంగ పాత్ర, అధికారాలు మరియు విధులను నిర్దేశించినప్పటికీ, రాష్ట్ర స్థాయిలో, డివిజన్లు, జిల్లాలు, బ్లాక్‌లు/తాలూకాలు/సబ్-డివిజన్‌లకు పరిపాలనాపరంగా అధికార పరిధి ఉంది. 73వ మరియు 74వ రాజ్యాంగ సవరణలు పంచాయతీలు మరియు మునిసిపాలిటీలను నిర్దేశిత అధికారాలు మరియు విధులతో సృష్టించాయి కానీ స్థానిక ప్రభుత్వాలు అమలు చేయవలసిన అధికారాలు మరియు విధులపై రాష్ట్ర చట్టసభలు చేసిన చట్టాల ప్రకారమే ఉంటాయి.

5. చట్టం ద్వారా నిర్దేశించిన ప్రాంతీయ స్థాయిలతో, వాటిలోని మళ్ళింపులు మరియు సంక్లిష్టతలు, సమాచార లోపానకి దారితీస్తాయి మరియు అనిశ్చితులను కలిగిస్తాయి. అందువలన లోపాన్ని పూడ్చటానికి వికేంద్రీకరణపరమైన నిర్ణయాన్ని తీసుకోవడం ఒక సాధనమౌతుంది. అన్ని ప్రాంతాలు మరియు స్థాయిల కార్యకలాపాల మధ్య గొప్ప స్థాయిలో అంతర-సంబంధాలు ఉంటాయి. ఈ అంతర-సంబంధాలను మెరుగ్గా ఉపయోగించడానికి మరియు చక్కని సమన్వయంతో, స్థిరమైన నిర్ణయాలు తీసుకునేలా కేంద్రీకృత నిర్ణయాలు అనుమతిస్తాయి. మరొక వైపు, సమాచారం నిరంతరాయంగా ఉండాలి మరియు అటువంటి సమాచారం పొందడానికి అవసరమైన వ్యయం కేంద్రీకృత నిర్ణయాల యొక్క ప్రయోజనాల కంటే ఎక్కువ ఫలితాలు ఉండాలి అని వికేంద్రీకరణ యొక్క ఉద్దేశం. నిర్ణయాలు తీసుకొనే ప్రక్రియ కోసం సమాచారాన్ని సేకరించటానికి అధిక వ్యయం అయినప్పటికిని దీని వలన వచ్చే ప్రయోజనాలు కేంద్రీకృత నిర్ణయాల కంటే మెరుగ్గా ఉంటాయని ఒక అభిప్రాయం. ఈ విషయంలో కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు క్రింది స్థాయి పరిపాలనపై విధించే "అన్ని పరిస్థితులకు ఒకే రకమైన" కార్యక్రమాలకు మరియు పథకాలకు ప్రత్యామ్నాయం ఏమిటి?

6. వికేంద్రీకరణను, ప్రక్రియలు మరియు సంస్థల పరంగా విశ్లేషించాలి. కేంద్రీకరణ లేదా వికేంద్రీకరణల మధ్య ఉన్న తేడాలను విశ్లేషించి, వాటిని అంచనా వేయడానికి సహాయపడే అంశాలు ఏమిటి?

7. ఉదాహరణకు, కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలో కేంద్ర ప్రాయోజిత పథకాలు (CSS) కి సంబంధించి, క్రింద తెలుపబడిన కొన్ని ప్రశ్నలతో మొదలు పెడదాము.

(A) CSS రాష్ట్రాల పరిధిలో ఉండవలసిన అంశం

(B) CSS రాష్ట్రాల పరిధిలో ఉండవలసిన అంశం అయినప్పటికీ, వాటికి ఉన్న పరిధి వల్ల కేంద్ర ఆర్ధిక రంగం క్రింద ఉంటుంది. అందువలన CSS కు అయ్యే ఖర్చును కేంద్ర మరియు రాష్ట్రాలు ఉమ్మడిగా భరిస్తాయి.

C) రాష్ట్రాల ప్రత్యేక సమస్యలను పరిష్కరించడానికి CSSను కేంద్ర పరిధిలోనే ఉంచాలి. ఉదాహరణకు ఈశాన్య రాష్ట్రాల (NE) ప్రత్యేక సమస్యలు మరియు CSS/ACA ద్వారా నిర్దిష్ట గ్రాంట్‌లు.

(D) కేంద్ర విధిలో భాగంగా ఉండవలసిన CSS.

(E) స్థానిక ప్రభుత్వాలకు మరింత వెసులుబాటు మరియు స్వయం ప్రతిపత్తి కల్పించడానికి కొన్ని రాష్ట్ర పథకాలను విడదీసి కేంద్ర పథకాలతో ఏకీకృతం చేయవచ్చా?

8. రాష్ట్ర స్థాయిలో అడగవలసిన ప్రశ్నలు : దిగువ స్థాయిలో తీసుకోవలసిన నిర్ణయాలను వారి వారి స్థాయిలను బట్టి ఉన్నత స్థాయిలో తీసుకుంటున్నారా? అటువంటి సమస్యలకు కొన్ని ఉదాహరణలు:

i. ఎటువంటి కార్యక్రమాలు మరియు విధులు జిల్లాల మున్సిపాలిటీలు పంచాయతీ స్థాయిలో నిర్వహించటం వలన ఎక్కువ ప్రయోజనాలు ఉంటాయి అని నిర్వహించవచ్చా?

a. ఒక జిల్లాలో చేసే కార్యక్రమాలు/ పథకాలు ఇతర జిల్లాలో ప్రభావం లేనివి.

b. కార్యక్రమాలు/ పథకాలు ఇతర జిల్లాలో మరియు రాష్ట్రంలో ప్రభావం ఉన్నవి.

c. జాతీయ మరియు రాష్ట్ర కార్యకలాపాలు కారణంగా జిల్లా స్థాయిలో అదనపు కృషి అవసరమైన కార్యక్రమాలు/ పథకాలు.

ii. దిగువ వర్గాలకు అందించగలిగిన ఆదాయ వనరులు ఏమిటి?

iii. స్థానిక ప్రభుత్వాలకు పన్ను వ్యవస్థలలో, ప్రత్యేకించి భూమి మరియు ఆస్తి పన్నులపై సవరణలను చేయడానికి మార్గదర్శకాలు ఏమిటి మరియు వాటిని స్థానిక ప్రభుత్వాలకు అప్పగించవచ్చా?

iv. వనరులను పెంచడానికి మరియు ప్రజా సేవలను సమర్థంగా అందించడానికి వీలు కలిగించేలా స్థానిక ప్రభుత్వాల సామర్థ్యాన్ని పెంచడానికి ఏమి చేయాలి?

v. గ్రామ, బ్లాక్ మరియు జిల్లా పంచాయతీ పరిధిలో ఆర్థిక, జనాభాపరమైన, భౌగోళిక మరియు ఆర్థిక గణాంకాలు కలిగి ఉండే ఆధునిక సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయడానికి ఏమి చేయాలి?

9. ఏజెన్సీల మరియు స్థాయిల మధ్య అనుసంధానాల మరియు సంబంధాల పెరుగుదల కోసం జవాబుదారీతనంతో కూడిన సమగ్రమైన విధానం అవసరం. విధాన రూపకల్పనకు మార్గదర్శకత్వం వహించడానికి మరియు ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలను తీసుకోవడంలో అవసరమైన అధికారం మరియు నియంత్రణలను పరీక్షించడానికి, పైన పేర్కొన్న ప్రతి సమస్యను పరిష్కరించడంలో నిర్వహించవలసిన కార్యకలాపాలను విస్తృతంగా ఒక ఫ్రేమ్‌వర్క్‌లో ఈ క్రింది విధంగా వివరించవచ్చు. ఇవి ప్రాంత స్థాయిలో విభిన్న ఏజెంట్లు మరియు సంస్థల కోసం అవసరమైన ప్రక్రియ.

I. సమాచారం అందించడం:

- విశ్లేషణ కోసం మౌలిక సమాచారం
- కొనసాగుతున్న ప్రయత్నాల సమీక్ష
- అభివృద్ధి రూపకల్పన (ప్రతిపాదించినది లేదా అంగీకరించినవి)
- పథకాలు (ప్రతిపాదించినవి లేదా అంగీకరించినవి)
- సూచించిన పథకాలకు స్పందన.

II. అమలు చేయటం కోసం సంస్థ

- పథకాల సమాచారాన్ని అందుకోవడం,
- నిర్దేశిత ప్రక్రియలను అవలంబించడం (టెండర్లు, ఆడిట్ మొదలైనవాటి కోసం)
- అందించిన వనరులను ఉపయోగించి పథకాన్ని అమలు చేయడం
- అమలు చేసిన పథకాల గురించి చెప్పటం.

III. భాద్యత నిర్వహణ:

- పథకాల స్వభావం, నిబంధనలు, సమయం, షెడ్యూల్, వనరులు మొదలైనవి అందుకోవడం.
- కొద్దిపాటి విశ్లేషణతో, పైన పేర్కొన్న వాటికి సరిపోయేలా పథకాల ప్రాంతం, టైప్-డిజైన్, సీక్వెన్సింగ్ మొదలైనవి నిర్ణయించడం.
- వనరులను సరైన క్రమం లో వినియోగించుకోవటం.

IV. నిర్ణయం తీసుకోవడం:

- సమాచార సేకరణ, కూర్పు మరియు విశ్లేషణ
- లక్ష్యాలు మరియు ప్రత్యామ్నాయాల పరిగణన.
- వనరులను పెంచడం.
- కార్యాచరణ ప్రణాళిక మరియు ప్రాజెక్ట్-ఎంపిక.
- అమలు చేయడం లేదా అమలుచేసేలా చేయడం.

10. వికేంద్రీకరణ, అధికారాల సరైన కేటాయింపుకు దారి తీస్తుంది అని భావిస్తారు, ఎందుకంటే ఇది అంతరప్రభుత్వ పోటీకి మద్దతు ఇస్తుంది, మరియు పౌరులకు అవసరమైన నాణ్యతలో మరియు పరిమాణంలో వస్తువులు మరియు సేవలను (పునఃపంపిణీతో సహా) అందించడానికి, సంస్థాగత ఖర్చులను సాధ్యమైనంత తక్కువగా లేదా సమానంగా ఉంచడానికి అవసరమైన చర్యలను చేపట్టేలా రాజకీయ నాయకులను మరియు ప్రభుత్వ రంగ అధికారులను ప్రేరేపిస్తుంది. అయితే, వికేంద్రీకరణ పరిధి చాలావరకు రాజకీయ పరిస్థితులు, అనివార్యతలు మరియు సలహాలపై ఆధారపడుతుంది. నిర్ణయాలను ప్రేరేపించడానికి పౌరులకు మరింత బలమైన ఆలోచన, ఎంపిక మరియు ప్రజలలో మరింత జవాబుదారీతనం అవసరం. అయితే, విధాన రూపకర్తలు మరియు పౌరులు, ఆర్థిక సమర్థత, ప్రజల జవాబుదారీతనం మరియు సాధికారత పరంగా వికేంద్రీకరణ కోసం హేతుబద్ధతను విశ్లేషించి, అంచనా వేయాలి.